భద్రత స్కీమ్‌తో పోలీసు కుటుంబాలకు భరోసా

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

చెక్కు అందజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, నవంబర్ 30: పోలీసు కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్ల వేళలా కృషి చేస్తుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ కింద శనివారం ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ రూ. 8 లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంఘం సెక్రటరీ వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

● డీఎంహెచ్‌ఓ కోటాచలం

ఆసుపత్రిని తనిఖీ చేసి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

సూర్యాపేట టౌన్/సూర్యాపేట, నవంబర్ 30: ఆసుపత్రుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను శనివారం ఆయన తనిఖీ చేశారు. శ్రీహాన్, సాయిదీప్తి, సాయిప్రసాద్, వీ కేర్ ఆసుపత్రుల్లో ఉపయోగిస్తున్న పరికరాలు, ధరల పట్టికను, అనుమతులతో పాటు సిబ్బంది పని తీరును పరిశీలించారు.

ఆర్టీసీ ఉద్యోగుల వన భోజన మహోత్సవం

సూర్యాపేట అర్బన్, నవంబర్ 30: సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు శనివారం కార్తిక వన భోజన మహోత్సవం నిర్వహించారు. ఉద్యోగులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నల్లగొండ డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల పని ఒత్తిడిని తగ్గించి కుటుంబ సభ్యులతో ఒకరోజు గడిపేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు కార్తిక వన భోజన మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎం సురేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై వ్యాఖ్యలు అర్థరహితం

● బీఆర్ఎస్ నాయకుడు సతీశ్

పాలకవీడు, నవంబర్ 30: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బీఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ తప్పులను ప్రతిపక్షాలపై నెట్టడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలను నిర్వహించడం చేతకాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించకపోగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఆరోపణలు మాని తమ గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. సమావేశంలో నాయకులు హరినాయక్, నాగయ్య, వీరబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తిరుమలగిరి, నవంబర్ 30: మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌ను ఎంఈఓ శాంతయ్యతో కలిసి తాసీల్దార్ హరిప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: పాఠశాలల పరిసరాలు, వంటగదుల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. గారకుంటతండా వెంటరాంపురంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని, మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వీరస్వామి, కవిత, వెంకటేశ్వర్లు, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

నడిగూడెం: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తెల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. శనివారం ఈకే పేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.సీఆర్పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు భాస్కర్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థుల మరణాలు

● విద్యార్థి సంఘాల నాయకులు

కోదాడ రూరల్ : గురుకులాల సమస్యలు పరిష్కరించాలని నినదిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 30: రాష్ట్రంలోని పలు ప్రభుత్వ విద్యాలయాలు, హాస్టళ్లలో ఇటీవల ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు మృతిచెందడాన్ని నిరసిస్తూ శనివారం నేరేడుచర్లలో ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు మరణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు వెంకట్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమర్రాజు వెంకట్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రెడ్డిపల్లి వినయ్, నాయకులు భార్గవ్, జ్యోతిబాబు, రాంప్రసాద్, సైదా, చెన్నకేశవులు, నిఖిల్, జయంత్, రాహుల్, సాయి, కృష్ణ, భరత్, వివేక్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: కోదాడలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయంతమైంది. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్ రావు, వేణు, రాకీ, కమల, ఉదయ్, చరణ్, ఉమేశ్, సుమన్, గౌతం పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: పట్టణంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, ఆయా సంఘాల నాయకులు పిడమర్తి భరత్, నాగరాజు, నాగయ్య, అభిరామ్, చింటు, నాని, మధు, అజయ్, విజయ్, వినయ్, నగేశ్, వివేక్, సాయి, శ్రీకాంత్, రాజు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పట్లు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	హుజూర్‌నగర్: 9182777638

ప్రజా విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 30: జిల్లావ్యాప్తంగా నేటి నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జయప్రదం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా అధికారులు నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రభుత్వం విడుదల చేసిన లోగో అయినటువంటి తెలంగాణ రైసింగ్ వన్ తప్పనిసరిగా ముద్రించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రొటోకాల్ తప్పక పాటించాలని ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 3వ తేదీన సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 'ప్రభుత్వం పిలిచింది' అనే అంశంపై నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని మండల కేంద్రాల్లో విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని డీఈఓ అశోక్‌ను ఆదేశించారు. జిల్లా అధికారులు ఎక్కడ పర్యటించినా ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసి వాటి నివేదికలను వెంటనే అందించాలని సూచించారు. కుటుంబ సర్వేలో భాగంగా డాటా ఆన్‌లైన్ ఎంట్రీ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, డీఎఫ్ఓ సతీశ్, సీపీఓ కిషన్, డీఈఓ అశోక్, డీటీడీఓ శంకర్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంఈఓకు సన్మానం

మేళ్లచెర్వు, నవంబర్ 30: మేళ్లచెర్వు ఎంఈఓగా పనిచేసి బదిలీపై వెళ్తున్న సైదానాయక్ వీడ్కోలు కార్యక్రమం శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహించారు. ప్రస్తుత ఎంఈఓ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైదానాయక్‌ను ఘనంగా సన్మానించారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు అనీల్‌కుమార్, రాములు నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితాన్ని సమాజ సేవకు కేటాయించాలి

● ఎంపీడీఓ రామచందర్‌రావు

కోదాడ రూరల్, నవంబర్ 30: ఉద్యోగులు రిటైర్డ్ అయిన తర్వాత తమ శేష జీవితాన్ని సమాజసేవకు కేటాయించాలని ఎంపీడీఓ వి.వి.రామచందర్‌రావు అన్నారు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన దోరకుంట పంచాయతీ స్వీపర్ ఆంజనేయశర్మ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రజితారెడ్డి, ఎంపీఓ పాండురంగన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఎరువులను వినియోగించుకోవాలి

గరిడేపల్లి, నవంబర్ 30: సబ్సిడీ ఎరువులు, విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీఏసీ చైర్పర్సన్ జె.కమల కోరారు. శనివారం సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు పండుగ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సహకార సంఘాలు రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి గోపి, రైతులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వేపలసింగారం పీఏసీఎస్ చైర్మన్ రాధాకృష్ణ అన్నారు. శనివారం నిర్వహించిన సహకార సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సమావేశంలో సీఈవో లింగయ్య, మాజీ సర్పంచ్ చక్కెర వీరారెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

రత్నవరం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

దిర్శించర్ల పాఠశాలలో..

నడిగూడెం, నవంబర్ 30: మండల పరిధిలోని రత్నవరం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు రజని, వెంకటాచారి, నరేంద్ర, ప్రమీల, నారాయణరావు, కృష్ణ వేణి, కరుణాకర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండల పరిధిలోని దిర్శించర్ల పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వల్లూరి శ్రీనివాసరావు, జూకూరి శ్రీనివాస్, చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎన్.విజయ్‌కుమార్, బి.శ్రీనివాస్, నూర్జహాన్, సైదాబి, నెల్సన్, ఇందిరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మోతె, నవంబర్ 30:మామిళ్లగూడెం గ్రామానికి చెందిన కారింగుల సైదులు (39) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో సైదులుతో కలిసి పదో తరగతి చదివిన స్నేహితులు శనివారం అతని పిల్లల చదువుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. సుంకర రవి, షేక్ నాగుల్‌మీరా, జనార్ధన్, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం

నడిగూడెం: మండల కేంద్రం నడిగూడెంలో కోదండరామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కల్యాణ మండపానికి నారాయణగూడెం గ్రామానికి చెందిన ఊటుకూరు నాగేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మి దంపతులు శనివారం రూ.51,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరి శెట్టి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కొండా వెంకట సత్యనారాయణ, కోశాధికారి సూర్య ప్రకాశ్‌రావు సత్కరించారు. ఆలయ అభివృద్ధికి అందరూసహకరించాలని వారు కోరారు.

టమాటా తరలిస్తున్న వాహనం బోల్తా

కోదాడ రూరల్, నవంబర్ 30: టమాటా లోడుతో వెళ్తున్న వాహనం బోల్తాపడిన ఘటన శనివారం తెల్లవారుజామున నల్లబండగూడెం శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఏపీలోని కర్నూలు నుంచి కోదాడ మీదుగా జగ్గయ్యపేట మార్కెట్‌కు టమాటా తరలిస్తున్న టాటా ఏస్ వాహనం నల్లబండగూడెం శివారులో 65వ నంబర్ జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. అయితే, టమాటా మొత్తం రోడ్డుపై పడిపోయాయి.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పెన్‌పహాడ్, నవంబర్ 30: అనుమతులు లేకుండా నాగులపహాడ్ ఏటి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సిబ్బందితో కలిసి ఎస్సై గోపికృష్ణ శనివారం తెల్లవారుజామున దోసపహాడ్ గ్రామంలో పట్టుకున్నారు. ట్రాక్టర్లను పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్లు, ఓనర్లు రపంగి ఉపేందర్, రపంగి సత్యం, మామిడి లింగయ్య, కుక్కడపు గోవర్ధన్‌పై కేసు నమోదు చేశారు.

ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా అవినాష్

గరిడేపల్లి, నవంబర్ 30: ధరణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొండ అవినాష్‌ను ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అవినాష్ తెలిపారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ

కోదాడ టౌన్, నవంబర్ 30: కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.హడ్సరాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో కళాశాలలో కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన హడ్సరాణికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.సైదిరెడ్డి, మాతంగి యాకూబ్, ఫ్రాన్సిస్ వెంకటేశ్వరరెడ్డి, కె.సైదులు, టి.రాజు, ఎన్.సైదమ్మ, ఎన్ఎం.రఫీ, ఎ.రాజు, సుమలత, జి.ఎల్.ఎన్.రెడ్డి, శ్రీలక్ష్మి, మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ యాదమ్మ, బాలరాజు, భవాని, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మద్దిరాల, నవంబర్ 30: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలోని మామిండ్లమడవ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లు ఉమామహేశ్వరి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గ్రామం నుంచి తండాలకు వెళ్లేందుకు రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు విన్నవించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, కార్యదర్శులు ఉమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీ

● సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

సీపీఎం జిల్లా మహాసభలో మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

సూర్యాపేట టౌన్, నవంబర్ 30: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, శాసన మండలి మాజీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సీపీఎం జిల్లా మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశంలో రాజ్యాంగాన్ని కాకుండా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు పండుగ పేరుతో హడావుడి చేస్తున్నారని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు జరిగినప్పుడే రైతులకు పండుగ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అంబానీ, అదానీపై యుద్ధం చేస్తున్నానని చెబుతుంటే, రాష్ట్రంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం అదానీ వద్ద రూ.100 కోట్ల విరాళం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పారేపల్లి వెంకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, పారెపల్లి శేఖర్‌రావు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి: నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, నవంబర్ 30: మండల పరిధిలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నృసింహుని నిత్యకల్యాణం శనివారం వైభవంగా జరిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, భక్తులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి ఆలయంలో మాసశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వలివేటి వీరభద్రశర్మ, ఈఓ ఎం.పి.లక్ష్మణరావు, సహాయ అర్చకులు సాగర్‌శర్మ, శివ, భక్తులు పాల్గొన్నారు.

చివ్వెంల: ఉండ్రుగొండ గుట్టల్లో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో గల ఉమామహేశ్వర ఆలయంలో శనివారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మనోహరశర్మ, నవీన్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

పెన్‌పహాడ్: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మఠంపల్లి, నవంబర్ 30: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి నివారణపై శనివారం అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటాచారి, ప్రిన్సిపాల్ వీరబాబు, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని అనాజిపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లింగయ్య అన్నారు. డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.

ప్రజలు కలిసిమెలిసి ఉండాలి

పెన్‌పహాడ్, నవంబర్ 30: కుల వివక్షకు తావులేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని తాసీల్దార్ లాలునాయక్ అన్నారు. శనివారం నాగులపహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎస్సై గోపికృష్ణ, సూపరింటెండెంట్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

పోలీసుల మానసికోల్లాసానికి పరేడ్

హుజూర్‌నగర్, నవంబర్ 30: పోలీసుల మానసికోల్లాసం కోసమే పరేడ్ నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఐదుగురు ఎస్సైలు, సిబ్బందితో కలిసి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

చిలుకూరు, నవంబర్ 30: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మండలంలోని బేతవోలు, కొండాపురం గ్రామాల్లో శనివారం కళాజాత బృందం సభ్యులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి రాము, కళాజాత బృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్